Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణవీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి : 1 | సంచిక : 161 | హైదరాబాద్ | బుధవారం | 21.02.2024 | పేజీలు : 8 | రూ 4/-

## కన్నెపల్లి నుండి మేడారానికి సమ్మక్క సారలమ్మ

### ఆగమనం...అద్వితీయం !

**తెలంగాణవీణ, మేడారం :** మేడారం జాతరలో ప్రధాన ఘట్టం సమ్మక్క, సారలమ్మ దేవతలను గద్దెపైకి తీసుకురావడం. అమ్మల రాక ఘట్టం తో... భక్తులకు కలిగే అద్భుత అనుభూతి అనిర్వచనీయం. లక్షలాది మంది భక్తులు తమ హృదయంలో సమ్మక్క-సారలమ్మను నింపుకొని మొక్కులు చెల్లించే దృశ్యాన్ని కళ్లారా చూడాలి తప్ప వర్ణించలేం. సమ్మక్క, సారలమ్మ పూజారులను ఒప్పించి అమ్మవార్లను గద్దెకు తీసుకురావడం అధికార యంత్రాంగానికి విధిగా అనాదిగా వస్తున్న ఆచారం. ఆ సమయంలో దేవతల ఆగమనం కోసం పడిగాపులు కాసే లక్షలాది మంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించేందుకు అధికారులు పూజారులను బతిమాలి ఒప్పించి తీసుకొస్తారు. గిరిజన సంప్రదాయక వాయిద్యాలతో సమ్మక్క, సారక్కలను తీసుకొచ్చే ఆ ఘట్టం మహోద్విగ్నంగా ఉంటుంది. 6

## ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- ఢిల్లీలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డి
- తెలంగాణలో రహదారుల అభివృద్ధి పనులపై గడ్కరీతో చర్చ
- రోడ్లకు సంబంధించి నిధుల కేటాయింపు పెంచాలని విజ్ఞప్తి
- గడ్కరీతో భేటీలో పాల్గొన్న భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. రేవంత్ రెడ్డితో పాటు గడ్కరీతో సమావేశమైన వారిలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. తెలంగాణలో నేషనల్ హైవేల నిర్మాణం, ప్రాంతీయ రింగ్ రోడ్, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్ల అభివృద్ధి, సిర్పూర్-కాగజ్ నగర్ నేషనల్ హైవే, భువనగిరి రహదారి, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను ఈ సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. మొత్తమ్మీద 15 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారుల స్థాయికి అప్ గ్రేడ్ చేయాలని కోరారు. అంతేకాదు, శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కేంద్రం మంజూరు చేసిన కేబుల్ బ్రిడ్జిని మరో ప్రాంతానికి మార్చే అంశం కూడా నితిన్ గడ్కరీతో సమావేశంలో ప్రస్తావించారు. సెంట్రల్ రోడ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు నిధుల కేటాయింపు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇక, నల్గొండ పట్టణానికి బైపాస్ రోడ్ మంజూరు చేయాలని, నల్గొండలో రవాణా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోమటిరెడ్డి కేంద్రమంత్రి గడ్కరీని కోరినట్టు తెలిసింది.

## రాజ్య సభ సభ్యులుగా ముగ్గురు ఏకగ్రీవ ఎన్నిక

- రేణుకాచౌదరీ, అనిల్ కుమార్ యాదవ్, వద్దిరాజు ఎన్నిక ఏకగ్రీవం
- సీఎం రేవంత్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపిన రేణుకాచౌదరీ, అనిల్ కుమార్
- కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపిన బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు

6



## ప్రతి విషయములో రైతులకు రాష్ట్ర ప్రభుత్వము అండగా ఉంటుంది

### - తుమ్మల నాగేశ్వర రావు

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** రైతులు పంట వేసిన రోజు నుండి ఆ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకొనేంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి విషయములో రైతులకు అండగా ఉంటుందని గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీయుత తుమ్మల నాగేశ్వర రావు గారు తెలియజేసారు. 6



## ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్యని పరామర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే హరీష్ రావు

6





## సిఎస్ తో భేటీ అయిన కేంద్ర ఎంఎస్ఎంఇ శాఖ కార్యదర్శి ఎస్సిఎల్ దాస్



**తెలంగాణవీణ, అమరావతి :** కేంద్ర ఎంఎస్ఎంఇ శాఖ కార్యదర్శి ఎస్సిఎల్ దాస్ మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో ఎంఎస్ఎంఇ రంగానికి సంబంధించి అమలు చేస్తున్న పలు ప్రాజెక్టులు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్ ఆర్ ఐటి కళాశాలకు చెందిన ఆక్రమ నిర్మాణాలను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్





**తెలంగాణ వీణ/దుండిగల్:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో గల చిన్నదామర చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైకోర్టు ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో నీటిపారుదల మరియు రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు ఈరోజు సంయుక్తంగా చెరువుని పరిశీలించడం జరిగింది.నీటిపారుదల శాఖ మ్యాప్ కోఆర్డినేటర్స్ తో కబ్జా జరిగిన ప్రాంతాన్ని అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. దుండిగల్ సర్వే నెంబర్ 405 లో గల ఈ చెరువ విస్తీర్ణం మొత్తం 78.2 ఎకరాలు ఉండగా అందులో సుమారు 30 ఎకరాలు కబ్జా జరిగినట్టు ప్రాథమికంగా గుర్తించారు.

## సుభాష్ నగర్ లో యాసిన్ బేగ్ హత్య కేసును చేదించిన పోలీసులు..



**తెలంగాణ వీణ, జీడిమెట్ల :** జీడిమెట్ల పరిధిలో ని సుభాష్నగర్ లో నెల 9 వ తేదీ న జరిగిన అత్య చేసిన నిందితుడు ఫేకు ఖాన్(35) అనే నిందితుడి అరెస్ట్.. మద్యం మత్తులో స్నేహితుల మధ్య గొడవవే హత్యకు కారణమని తెలిపిన బాలనగర్ ఏసిపి హన్మంతరావు..డ్రమ్ములు కోసే కత్తితో మెడపై దాడిచేసిన ఫేకు ఖాన్..అక్కడికక్కడే మృతిచెందిన యాసిన్ బేగ్(45)..హత్య అనంతరం వెస్ట్ బెంగాల్ కి పారిపోయిన నిందితుడు..కేసు దర్యాప్తులో భాగంగా కోల్ కత్తా నుండి నిందితుడిని పట్టుకొచ్చి రిమాండ్ కు తరలించిన పోలీసులు. మృతుడు యాసిన్ బేగ్(45),నిందితుడు ఫేకు ఖాన్(35) ఇద్దరు పలు హత్య కేసుల్లో పాత నిందితులు..

## జిహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ లోఉప్పల్ సమస్యల పట్ల పరిష్కారం చూపాలన్న ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ ఉప్పల్ :** మంగళవారం జిహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతు చెరువులను అభివృద్ధి చేయాలని,గుర్రపు డెక్క తొలగించాలని, డ్రైనేజ్ సమస్యలు,రోడ్లు,విధి దీపాల సమస్యలు,గ్రేవీయార్డ్,స్ట్రీట్ డాగ్స్,బోర్ వెల్, పార్కింగ్ కు ప్లేస్ లెకుండా హోటల్ అండ్ రెస్టారెంట్స్ కి పెర్మిషన్స్ ఇవ్వకూడదని, పలు సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అన్నారు

## ఓయూలో వాణిజ్య విభాగం యూజి వార్షిక డిపార్ట్మెంటల్ కాన్ఫరెన్స్

**తెలంగాణవీణ/ఓయూ:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగం యూ జి(బీ. కామ్) వార్షిక డిపార్ట్మెంటల్ కాన్ఫరెన్స్ 2023ని ఫిబ్రవరి 20, 2024న యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించింది. ఉస్మానియా యూనివర్శిటీ గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ డి.రవీందర్ కామర్స్ విద్యలో అభివృద్ధి చెందుతున్న పోకడలు మరియు బి.కాం కోర్సుల ప్రాముఖ్యతపై కీలకోపన్యాసం చేశారు. అకడమిక్ ఆడిట్ డైరెక్టరేట్ ప్రొఫెసర్ బి. శ్రీనగేష్ కూడా గౌరవ అతిథిగా హాజరై, వాణిజ్య విద్య యొక్క ప్రస్తుత అవసరాలు మరియు ప్రాముఖ్యత గురించి చర్చించారు. యూ జీ. వార్షిక డిపార్ట్మెంటల్ కాన్ఫరెన్స్ సంప్రదాయాలు మరియు అభ్యాసాలను ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగం అధిపతి Sr. ప్రొఫెసర్ D. చెన్నప్ప ఎత్తిచూపారు మరియు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను సన్మానించడంతో పాటు ఉన్నత విద్యకు విభాగం యొక్క సహకారాన్ని గుర్తించారు. కామర్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ ఎం. గంగాధర్ మాట్లాడుతూ కొత్త కోర్సుల ప్రవేశం, ఉన్నత విద్యారంగంలో అభివృద్ధి చెందుతున్న తీరు గురించి వివరించారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ కామర్స్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె. కృష్ణ చైతన్య, బీ. కామ్ పాఠ్యాంశాల మార్పులపై అంతర్దృష్టులను పంచుకున్నారు మరియు పాఠ్యాంశాల అభివృద్ధి కోసం కళాశాల ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం నుండి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు సీనియర్ ప్రొఫెసర్ వి. అప్పారావు, బి.కాం ఫలితాల్లో ట్రెండ్లు మరియు వార్షిక డిపార్ట్మెంటల్ కాన్ఫరెన్స్లను నిర్వహించే డిపార్ట్మెంట్ సంప్రదాయంపై చర్చించారు. యు సీ సీ మరియు బీయం, ఓయూ ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు, వాణిజ్యం మరియు నిర్వహణ విభాగం యొక్క బలాలు మరియు విశ్వవిద్యాలయ విద్యా కార్యకలాపాలలో వారి పాత్రను హైలైట్ చేశారు. కాన్ఫరెన్స్కన్వీనర్ప్రొఫెసర్ఇంద్రకంటిశేఖర్,2021,2022 మరియు 2023 విద్యా సంవత్సరాలకు సంబంధించిన బీ కామ్ కోర్సు ఫలితాల విశ్లేషణతో పాటు, యం కాం కోర్సులో ప్రవేశాల సంభావ్యతపై చర్చలను అందించారు. సెమినార్లో వైస్ ప్రిన్సిపల్ యుసిసి అండ్ బిఎం ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్, ప్రొఫెసర్ కవితాదేవి, ప్రొఫెసర్ సివి. రంజని, డాక్టర్ జి. శ్రీనివాస్, వాణిజ్య విభాగం అధ్యాపకులు. అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్ మరియు ఫ్యాకల్టీ సభ్యులు ఇంటరాక్టివ్ సెషన్లలో పాల్గొన్నారు, టాక్సేషన్ మరియు రీసెర్చ్ మెథడాలజీ సబ్జెక్టుల సమకాలీకరణ, ప్రశ్న పత్రాల లాజిస్టిక్స్ మరియు మూల్యాంకన వ్యవస్థలను మెరుగుపరచడం వంటి సమస్యలను పరిష్కరించారు. సదస్సు ముగింపు సందర్భంగా కాన్ఫరెన్స్ కో-కన్వీనర్ డాక్టర్ కె. శ్రీనివాస్ లాంఛనంగా ధన్యవాదాలు తెలిపారు.






## కాలనీ సమస్యల పైన పర్యటించిన డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు





**తెలంగాణ వీణ /ఉప్పల్:** రామంతపూర్ డివిజన్, న్యూ గోకలే నగర్ కాలనీ మహంకాళి టెంపుల్ దగ్గర నెలకొన్న సమస్యలు త్రాగే నీటి సమస్య, రోడ్డు సమస్య ఉన్నందున కాలనీ వాసులు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు కలిసి వివరించారు. వెంటనే వెంకట్రావు వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ కిషన్ తో కలిసి కాలనీలో పర్యటించి ఎక్కడైతే వాటర్ సరిగా రావడం లేదు అక్కడ తొందరగా వారికి డ్రింకింగ్ వాటర్ వచ్చే విధంగా చేయాలని సూచించారు. దానికి వారు తగు చర్యలు తొందరగానే తీసుకుంటామని తెలిపారు. తర్వాత మహంకాళి అమ్మవారి టెంపుల్ ఎదురుగా ఉన్న రోడ్డు సమస్య కూడా తొందరగానే వేయిస్తామని వెంకట్రావు కాలనీ పెద్దలకు తెలిపారు. సమస్యలు తెలిపిన వెంటనే స్పందించి వచ్చి సమస్యలను పరిశీలించిన వెంకట్రావు కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు వి సంజీవరెడ్డి, పి విజయ్ కుమార్, జగన్నాథం, దయానంద్ శర్మ వారితోపాటు బిజెపి నాయకులు రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకురి కుమారస్వామి, కందకట్ల దయానంద రెడ్డి, వేముల తిరుపతయ్య, అల్లాడి నిరంజన్ గౌడ్

## ఉద్యమ జ్వాలను రగిలించిన సర్దార్ సిరిపురం యాదయ్యకు ఘన నివాళులు



**తెలంగాణ వీణ /ఉప్పల్:** ఓయూ యన్ సీ సీ గేటుకు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ ఎన్ ఎఫ్ సి నగర్ పిట్టల ఆర్గానిక్ పరిధిలో తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ జర్నలిస్ట్ పిట్టల శ్రీశైలం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించిన సిరిపురం యాదయ్య 14వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రచయిత అందెశ్రీ మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర కార్యవర్గ, ఘట్కేసర్ మండల ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మత్యాగం చేసిన ప్రదేశంలోనే సిరిపురం యాదయ్య విగ్రహాన్ని నెలకొల్పాలని అలాగే ఓయూ నసీసీ గేటుకు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టాలని యాదయ్య చేసిన త్యాగం తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచిపోయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మారావు,సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి,మాజీ ఎంపిటిసి సభ్యులు జంపాల రమేష్, మాజీ సర్పంచ్ గాంధర్ లక్ష్మీనారాయణ,నాయకులు శంకర్ రెడ్డి, వెంకట్ నారాయణ, దయాకర్ రెడ్డి, మల్లయ్య, జంగారెడ్డి, సామాజిక కార్యకర్తలు జీవన్ రెడ్డి, చిలకా గణేష్, తదితరులు పాల్గొన్నారు

## దేశ పునర్నిర్మాణమే ఏబీవీపీ లక్ష్యం




**తెలంగాణ వీణ/ఓయూ:** ఏ బీ వీ పీ సైఫాబాద్ సైన్స్ కళాశాల (ఓయూ) నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఏ బీ వీ పీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి & విద్యానగర్ విభాగ్ కన్వీనర్ పృథ్వి తేజ మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9 న ఢిల్లీ యూనివర్సిటీలో అతికొద్ది మంది విద్యార్థులు & ప్రొఫెసర్లతో ఏర్పడి ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఏబీవీపీ ఎదిగింది. నిరంతరం విద్యార్థి సమస్యలపై పోరాడుతూ దేశం కోసం పనిచేసే ఏకైక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ, దేశం కోసం మరియు జాతీయ జెండా కోసం సామ జగన్మోహన్ గారి లాంటి ఎందరో విద్యార్థి నాయకులు ప్రాణాలర్పించారు.విద్యార్థి పరిషత్ ధర్నాలు, ఉద్యమాలు, రాస్తారోకోలే కాకుండా వివిధ ఆయా మల ద్వారా విద్యార్థులకు సేవలు ఎస్ ఎఫ్ డి, ఎస్ ఎఫ్ ఎస్, థింక్ ఇండియా మరియు వివిధ ద్వారా స్టూడెంట్స్ దగ్గరికి విద్యార్థుల్లో ఉన్న పరిజ్ఞానాన్ని మేధస్సును వెలికి తీసి ప్రపంచానికి చాటుతుంది. ఈ అర్బన్ నక్సలిజం వల్ల విద్యార్థులు వారి జీవితాలను నష్టపోతున్నారు. యూనివర్సిటీ విద్యార్థికి ఉండవలసిన ముఖ్య లక్షణం ప్రశ్నించే తత్వం అని, విద్యార్థులు అడ్జస్ట్ మెంట్ అయిపోతే సమస్యలు తీరవు సమస్యల కోసం పోరాడితేనే ఆ సమస్యలు తీరుతాయని, విద్యార్థి పరిషత్ మీ జీవితాలకు మార్గదర్శకం చూపిస్తూ జీవితంలో ఏ విధంగా మెలిగాలో తెలియజేస్తుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా సమాజంలో జరిగే ప్రతీ విషయం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ, తెలంగాణ యూనివర్సిటీ కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ కమిటీలో కళాశాల అధ్యక్షులుగా నితిన్ , కార్యదర్శిగా గౌతం లను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా, వివేక్ ,సిద్దార్థ, శ్రీవాణి , వరప్రసాద్ , సంయుక్త కార్యదర్శులుగా ఆదిత్య , శ్రీధర్ , ప్రత్యూష , కార్తిక్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో గోపి ,చందు , విష్ణు , నాగేంద్ర , వినయ్ , రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ జట్టుకు రూ.10 లక్షల నజరానా

* రంజీ ఎలైట్ ట్రోఫీ గెలిస్తే టీమ్ కు రూ.కోటి, ప్రతీ ప్లేయర్ కు బీఎండబ్ల్యూ కారు కానుక
* హెచ్ సీ ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు వెల్లడి



**తెలంగాణవీణ,హైదరాబాద్:** రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్లో విజేతగా నిలిచిన హైదరాబాద్ జట్టుపై హెచ్సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్ రావు వరాల జల్లు కురిపించారు. హైదరాబాద్ జట్టుకు రూ.10 లక్షల నజరానా ప్రకటించారు. వ్యక్తిగతంగా ఈ సీజన్లో మెరుగైన ప్రదర్శన కనబర్చిన కెప్టెన్ తిలక్వర్మ, ఓపెనర్ తన్మయ్ అగర్వాల్, స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్, ఫైనల్లో సెంచరీలు సాధించిన నితిశ్ రెడ్డి, ప్రజ్ఞయ్ రెడ్డికి తలో రూ.50 వేలు ప్రత్యేక నగదు బహుమతిని జగన్మోహన్ రావు ప్రకటించారు. ఉప్పల్ స్టేడియంలో మంగళవారం ముగిసిన రంజీ ట్రోఫీ ప్లేట్ ఫైనల్లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో మేఘాలయను ఓడించింది. అనంతరం జరిగిన ట్రోఫీ ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జగన్ మోహన్ రావు మాట్లాడుతూ.. హైదరాబాద్ వచ్చే ఏడాది రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ కు అర్హత సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.

వచ్చే 2-3 ఏళ్లలో రంజీ ఎలైట్ ట్రోఫీ గెలిస్తే జట్టుకు రూ. కోటి, జట్టులోని ప్రతి ఆటగాడికి బీఎండబ్ల్యూ కారు ఇస్తామని జగన్ మోహన్ రావు బంపరాఫర్ ఇచ్చారు.

హైదరాబాద్ జట్టు ప్లేట్ నుంచి ఎలైట్ గ్రూప్ చేరుకోవడంతో నిర్దేశిత లక్ష్యం పూర్తయిందని జగన్ మోహన్ రావు అన్నారు. వచ్చే సీజన్ లో ఎలైట్ గ్రూప్ లో జట్టు సత్తా చాటాలని ఆకాంక్షించారు. రాబోయే మూడేళ్లలో హైదరాబాద్ రంజీ ట్రోఫీ చాంపియన్ గా నిలవాలన్నారు. ఇందుకు హెచ్ సీ ఏ తరపున జట్టు కు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ సీఏ కోశాధికారి సీజే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అధ్యక్షుడి సహకారం అమోఘం : తిలక్ వర్మ , హైదరాబాద్ కెప్టెన్**

రంజీ ట్రోఫీ (ఎలైట్) విజయం సాధిస్తే జట్టుకు రూ. 1 కోటి నజరానా, ఆటగాళ్లకు ఒక్కొక్కరికి బిఎండబ్ల్యూ కారు బహుమానంగా ఇస్తామని హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ప్రకటించటం సంతోషంగా ఉందని హైదరాబాద్ కెప్టెన్ తిలక్ వర్మ అన్నాడు. 'వ్యక్తిగతంగా నాకు, జట్టుకు ఆటనే ప్రధానం. ప్రతి మ్యాచ్లో విజయం కోసమే పోరాడుతాం. గెలుపు తప్ప మరో ధ్యాస ఉండదు. రానున్న రెండు సీజన్లలో హైదరాబాద్ను రంజీ ట్రోఫీ విజేతగా నిలుపటమే లక్ష్యం. కానీ అడ్మినిస్ట్రేషన్ నుంచి సైతం ఆటగాళ్లకు ప్రోత్సాహకంగా నగదు బహుమతి, కార్లు అందిస్తామని ప్రకటించటం బాగుంది. ఆటగాళ్లకు ఇది మరింత ఉత్సాహం ఇస్తుందని' తిలక్ వర్మ అన్నాడు.

## అధికారులతో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక సమీక్ష



**తెలంగాణ వీణ /ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ చౌదరిగుడ గ్రామపంచాయతీలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక అధికారి సాంబశివరావు (డిఆర్డిఏ) అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అనుమతులు లేని అక్రమ కట్టడాలు నాలాల కబ్జాలు కబ్జాలు గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పరిధిలో చేపట్టిన పనులు,చేపట్టాల్సిన పనుల గురించి వాటి పురోగతి గురించి సమీక్షించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 62 కాలనీలలో మిషన్ భగీరథ నీరు అందరికీ అందే విధంగా పైప్ లైన్ గేట్ వాల్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామ పరిధిలో అవసరమైన రహదారులు వాటి ఎస్టిమేషన్లు గురించి చర్చించారు.అలాగే ఎన్ఆర్ఈజీఎస్ పనులు వాటి పురోగతిపై చర్చించారు.నిధులను పూర్తి స్థాయిలో ఉపయోగించి పనులను చేపట్టాలని అన్నారు. గ్రామంలో పోస్ట్ ఆఫీస్ కు గది ఏర్పాటు చేయాలని.అనుకున్న సమయానికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రామారావు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, ఏఈలు వెంకటరెడ్డి,పరమేష్, మాజీ వార్డు సభ్యులు సుధాకర్, నర్సింగ్ ముదిరాజ్, గ్రామ కార్యదర్శి,బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## సాధారణ బస్సు ప్రయాణికులకు సజ్జనార్ రిక్వెస్ట్

**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర రేపటి నుంచి ప్రారంభం కానుంది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ఈ జాతరకు తరలిరానున్నారు. అయితే జాతరకు వెళ్లేవారి కోసం టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని



అన్ని డిపోలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి కూడా వందల సంఖ్యలో ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతోంది. గ్రేటర్ జోన్‌లో ఆర్టీసీ 2,8500 బస్సులు నడుపుతుండగా.. వాటిలో దాదాపు 2 వేల బస్సులను మేడారానికి కేటాయించింది. హైదరాబాద్ నగరంలో సిటీ బస్సుల్లో నిత్యం 21 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తారని అంచనా.అయితే ఇన్ని వందల బస్సులు ఒకేసారి తగ్గిపోవడంతో హైదరాబాద్ నగరవాసులకు ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసులకు, ఇతర పనుల మీద బయటకు వెళ్లేవారు బస్సుల కోసం ఆర్టీసీ బస్టాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అటు మియాపూర్ నుంచి అటు హయత్ నగర్ వరకు అన్ని బస్టాపుల్లోనూ బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూపులు చూస్తున్నారు. సమయానికి బస్సులు రాక గంటల తరబడి వేచి చూస్తున్నారు.హైదరాబాద్ నగరంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. సాధారణ ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతోన్న మాట వాస్తవమేనని.. పెద్ద మనసుతో తమకు సహకరించాలని సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేశారు.

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కోసం ఫన్నీ పోస్టులు



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :**సోషల్ మీడియాలో ఇటీవల వైరల్ గా మారిన కుమారీ ఆంటీ డైలాగ్ 'మీది థౌజండ్ రూపీస్ అయింది. రెండు లివర్లు ఎక్స్ట్రా'.. ఈ ఒక్క డైలాగ్ తో కుమారీ ఆంటీ లైఫే మారిపోయింది. సోషల్ మీడియాలో ఈ డైలాగ్ బాగా ప్రాచుర్యం పొందడం చూసిన సిటీ ట్రాఫిక్ పోలీసులు.. తాజాగా దానిని కాపీ కొట్టారు. కుమారీ ఆంటీ స్టైల్ లో ట్రాఫిక్ ఉల్లంఘనులకు నవ్విస్తూనే చురకలు వేశారు.ఓ ద్విచక్ర వాహనదారుడు డ్రైవింగ్ చేస్తూనే ఫోన్ లో మాట్లాడుతున్న ఫొటోను ట్వీట్ చేస్తూ.. 'మీది మొత్తం రూ.థౌజండ్ అయింది. యూజర్ చార్జీలు ఎక్స్ ట్రా' అంటూ ట్వీట్ చేశారు. ట్రాఫిక్ రూల్స్ పై జనాలలో అవగాహన పెంచడానికి హైదరాబాద్ పోలీసులు వివిధ పద్ధతులను అవలంభిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ, ఫన్నీ పోస్టులతో పరోక్షంగా ట్రాఫిక్ రూల్స్ ను గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి కిందపడిన కారు.. ఇద్దరి మృతి



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్‌రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ఇద్దరు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఓఆర్ఆర్‌పై ప్రయాణిస్తున్న ఓ కారు నార్సింగి సమీపంలో అదుపుతప్పి కిందపడింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ముగ్గురిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కారులో ఐదుగురు ఉన్నట్టు తెలిపారు. మృతులను గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణంపై దర్యాప్తు చేస్తున్నారు.

## వా'ఢీ' వేడిగా జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :**విషయం హైకోర్టుదాకా వెళ్లాక.. సుదీర్ఘ విరామం తర్వాత.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం వాడివేడిగా సాగింది. వివిధ అక్రమాలు, సమస్యలపై సభ్యులు పార్టీలకతీతంగా ఒక్కతాటిపై నిలబడ్డారు. పని చేయని ఐఏఎస్‌లు అవసరం లేదన్నారు. డిప్యుటేషన్లపై వచ్చిన, రిటైరయ్యాక ఏళ్లకేళ్లు కొనసాగుతున్నవారు జీహెచ్ఎంసీకి గుదిబండలా మారారని విమర్శించారు. పేరుకు ఎందరో ఉన్నప్పటికీ కనీసం జీహెచ్ఎంసీకి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలు వసూలు చేయలేకపోవడమే కాక, పలు విభాగాల్లోని అధికారులు అవినీతికి పాల్పడుతూ, ప్రైవేట్ కంపెనీలకు ప్రయోజనం కల్పిస్తూ జీహెచ్ఎంసీని ముంచుతున్నారని ధ్వజమెత్తారు.అలాంటి వారినందరినీ పంపించాల్సిందేనని, ఆమేరకు తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని నివేదించారు. అందుకు మేయర్ సైతం అంగీకరించారు. ఆయా అంశాలపై తగిన విచారణలుజరిపి, తగిన చర్యలు తీసుకునేందుకు హౌస్ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. అధికారులే లక్ష్యంగా కార్పొరేటర్లు వ్యవహరించారు. దీనిపై పాలకమండలి ఏర్పాటయ్యాక మూడేళ్లకు జ్ఞానోదయమైందని మేయర్ వ్యాఖ్యానించడం విశేషం. గత ప్రభుత్వ ప్రస్తావనలు తేవడంతో పలు పర్యాయాలు బీఆర్ఎస్, ఇతర పక్షాల మధ్య వాదోపవాదాలు..మేయర్ పోడియం వైపు వెళ్లడం..తదితర పరిణామాలతో సమావేశం ఘాటుగా సాగింది. సమావేశం ప్రారంభం కాగానే మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ (బీజేపీ) మాట్లాడుతూ, ప్రశ్నలకు సైతం సరైన సమాధానం ఇవ్వలేని స్థితిలో అధికారులున్నారన్నారు. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్‌లకు రూ.11.06 కోట్లు వేతనాలుగా చెల్లిస్తున్నారు. వారు చేస్తున్నదేమిటి? గతంలో ఒక్క అడిషనల్ కమిషనర్ చేసిన పనిని నలుగురైదుగురికి అప్పగించారు. కొందరు వీఐపీలను సంతృప్తి పరచేందుకు వారి మనుషులను జీహెచ్ఎంసీలో నియమిస్తున్నారని ఆరోపించారు. డిప్యుటేషన్లపై ఏళ్లకేళ్లుగా కొనసాగుతున్న వారిని పంపించాలని డిమాండ్ చేశారు.

## మేడారం భక్తుల కోసం 'మొబైల్ యాప్'

**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** తెలంగాణ కుంభమేళా, రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క–సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులకు రోజు రోజుకూ సౌకర్యాలు మెరుగు పడుతున్నాయి. ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రతి విషయాన్ని ఆన్‌లైన్‌లో సెల్‌ఫోన్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం 'మై మేడారం యాప్'ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగే జాతరలో కల్పిస్తున్న మౌలిక వసతులు, ముఖ్య ఘట్టాల సమాచారాన్ని భక్తులకు అందుబాటులో ఉంచారు.స్మార్ట్‌ఫోన్‌లోని ప్లే స్టోర్‌లోకి వెళ్లి దీనిని డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇంటర్నెట్ అవసరం లేకుండా ఆఫ్‌లైన్‌లోనూ మేడారం సమాచారం మొత్తం తెలుసుకోవచ్చు. జాతరకు వచ్చే భక్తులకు ఇదొక వర ప్రసాదం. భాషాపరమైన ఇబ్బందులు తలెత్తకూడదని దీనిని తెలుగుతో పాటు ఇంగ్లీష్‌లోనూ రూపొందించారు. 'మై మేడారం' యాప్‌కు తోడు 'టీఎస్ఆర్టీసీ మేడారం జాతర', 'మేడారం పోలీస్ 2024' యాప్‌లను సైతం అందుబాటులో ఉంచారు. ఆర్టీసీ, పోలీసు సేవల సమాచారం ఆ యాప్‌లలో సమగ్రంగా ఉంటుంది.మై మేడారం యాప్‌లో జాతరలో ఏర్పాటు చేసిన అన్ని సౌకర్యాలు, వాటి స్థానాల వివరాలు ఉంటాయి. దీనికి తోడు జాతరలో ఎవరైనా తప్పిపోయిన వారిని వెతికే సౌకర్యం కూడా యాప్‌లో ఉంది. ఈ యాప్‌లో సమ్మక్క– సారక్క జాతర, తాగునీటి పాయింట్లు, బోర్లు, కుళాయిలు, మరుగుదొడ్లు, పార్కింగ్, సహాయ కేంద్రాలు, వైద్య శిబిరాలు, టీఎస్ఆర్టీసీ బస్సు సర్వీసులకు సంబంధించిన సమాచారం ఉంటుంది.




ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం గూగుల్ ప్లేస్టోర్ నుంచి, ఐఫోన్ వినియోగదారుల కోసం యాప్ స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 18004250620 కూడా భక్తులకు అందుబాటులో ఉంటుంది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, భక్తులకు వైద్య సహాయం అందించేందుకు 40 బైక్ అంబులెన్స్‌లు కూడా సైట్‌లో అందుబాటులో ఉంటాయి.

## తెలంగాణ ఇంటర్ పబ్లిక్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల..

**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫిబ్రవరి 28 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లను మంగళవారం (ఫిబ్రవరి 20) ఇంటర్ బోర్డు విడుదల చేసింది. టీఎస్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు పొందుపరిచారు. జూనియర్ కాలేజీల లాగిన్ ఐడీను నమోదు చేసి విద్యార్థుల హాల్ టికెట్లను సంబంధిత కాలేజీల ప్రిన్సిపాళ్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కాగా ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9.8 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు.



**తెలంగాణ ఇంటర్ ఫస్ట్ ఇయర్ 2024 పబ్లిక్ పరీక్షల తేదీలు ఇవే**

**ఫిబ్రవరి 28వ తేదీన (పార్ట్ 2) సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 1 పరీక్ష**
**మార్చి 1వ తేదీన (పార్ట్ 1) ఇంగ్లీష్ పేపర్ 1 పరీక్ష**
**మార్చి 4వ తేదీన (పార్ట్ 3) మేథమేటిక్స్ పేపర్ 1ఏ/బోటనీ పేపర్ 1/పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షలు**
**మార్చి 6వ తేదీన మేథమేటిక్స్ పేపర్ 1బి/జువాలజీ పేపర్-1/హిస్టరీ పేపర్ 1 పరీక్షలు**
**మార్చి 11వ తేదీన ఫిజిక్స్ పేపర్ 1/ఎకనామిక్స్ పేపర్ 1 పరీక్షలు**
**మార్చి 13వ తేదీన కెమిస్ట్రీ పేపర్ 1/కామర్స్ పేపర్ 1 పరీక్షలు**
**మార్చి 15వ తేదీన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 1/ బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్ 1 (For BiPC Students) పరీక్షలు**
**మార్చి 18వ తేదీన మోడరన్ లాంగ్వేజ్ పేపర్ 1/జియోగ్రఫీ పేపర్ 1 పరీక్షలు**

**తెలంగాణ ఇంటర్ సెకండ్ ఇయర్ 2024 పబ్లిక్ పరీక్షల తేదీలు ఇవే**

**ఫిబ్రవరి 29వ తేదీన (పార్ట్ 2) సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 2 పరీక్ష**
**మార్చి 2వ తేదీన (పార్ట్ 1) ఇంగ్లీష్ పేపర్ 2 పరీక్ష**
**మార్చి 5వ తేదీన (పార్ట్ 3) మేథమేటిక్స్ పేపర్ 2ఏ/బోటనీ పేపర్ 2/పొలిటికల్ సైన్స్ పేపర్ 2 పరీక్షలు**
**మార్చి 7వ తేదీన మేథమేటిక్స్ పేపర్ 2బి/ జువాలజీ పేపర్ 2/ హిస్టరీ పేపర్ 2 పరీక్షలు**
**మార్చి 12వ తేదీన ఫిజిక్స్ పేపర్ 2/ ఎకనామిక్స్ పేపర్ 2 పరీక్షలు**
**మార్చి 14వ తేదీన కెమిస్ట్రీ పేపర్ 2/ కామర్స్ పేపర్ 2 పరీక్షలు**
**మార్చి 16వ తేదీన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 2/ బ్రిడ్జి కోర్స్ మ్యాథ్స్ పేపర్ 2 (For BiPC Students) పరీక్షలు**
**మార్చి 19వ తేదీన మోడరన్ లాంగ్వేజ్ పేపర్ 2/ జియోగ్రఫీ పేపర్-2 పరీక్షలు**

## హైదరాబాద్ వాసులకు అలర్ట్

**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో బస్సుల్లో ప్రయాణించేవారికి అలర్ట్. ఈనెల 21 నుంచి 24 వరకు సిటీ బస్సుల్లో ప్రయాణించేవారు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవటమో.. ప్రత్యామ్నాయమార్గాలు చూసుకోవటమో చేయాల్సిన పరిస్థితి. ఎందుకంటే మేడారం జాతర సందర్భంగా బస్సులు అక్కడికి వెళ్తుండటంతో నగరంలో బస్సుల సంఖ్య తగ్గనుంది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో తిరిగే 2,850 సిటీ బస్సుల్లో దాదాపు 2 వేల వరకు మేడారం జాతరకు వెళ్లనున్నాయి. ఇప్పటికే కొన్ని బస్సులను ఆర్టీసీ అధికారులు జాతరకు కేటాయించారు. ఈ నెల 21 నుంచి పూర్తి స్థాయిలో బస్సులు మేడారానికి వెళ్లనున్నాయి. ఇందులో 250 బస్సులు నగరం నుంచి బయలుదేరనుండగా.. మిగతా బస్సులు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు తరలిపోనున్నాయి. ఆయా రోజుల్లో పనులు పెట్టుకుని ఆటోలు, క్యాబ్‌ల దోపిడీకి గురికాకుండా ఉంటారనే ఉద్దేశంతో హెచ్చరిస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.తెలంగాణలో మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చాక నగరంలో తిరిగే మహిళా ప్రయాణికుల సంఖ్య 11 లక్షల నుంచి 18 లక్షలకు చేరింది. ప్రస్తుతం ఇదే పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా ఉంది. ఇలాంటి తరుణంలో మేడారం జాతరకు లక్షలాది మంది ప్రయాణికులుంటారని టీఎస్ఆర్టీసీ అంచనా వేసింది. అందుకే నగరంలోని 2 వేల బస్సుల వరకూ జాతరకు కేటాయించారు. ఆ బస్సులు పోనూ.. కేవలం 850 బస్సులే నగరవాసులకు అందుబాటులో ఉండనున్నాయి. కాబట్టి ఈ నాలుగు రోజులు బస్సుల్లో ప్రయాణించి పనులు చక్కబెట్టుకోవాలని అనుకునేవారు తమ ప్రయాణాల్ని వాయిదా వేసుకుంటే ఉత్తమం.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# ఆంధ్రప్రదేశ్




# వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా నిధులను జమచేసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ...

## ఏలూరు జిల్లాలో 437 మంది లబ్ధిదారులకు రూ.3.52 కోట్ల ఆర్ధికసాయం ...









**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో:** ఏలూరు జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా కింద 477 మంది లబ్దిదారులకు రూ. 3..52 కోట్ల నిధులను లబ్దిదారుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళ వారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 5 వ విడత వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబిదారులకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి, నేరుగా వారి ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జమ చేశారు. ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు, సోషల్ వెల్ఫేర్ జె డి జయ ప్రకాష్, ఆర్డిఓ ఎన్ ఎస్ కె ఖాజావలి, మైనారిటీస్ అధికారి ఎన్ఎస్ కృపావరం, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్.నాగరాణి, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 437మంది జంటలకు రూ. 3.52 కోట్లు లబ్దిచేకూరిందన్నారు. వీరిలో బిసి కులానికి చెందిన 198 మందికి రూ. 1,కోటి 13, లక్ష 50వేలు, ఎస్సీలకు చెందిన 207 మందికి రూ. 2.కోట్ల, 9లక్షల , 80వేలు ఎస్టీలకు చెందిన 7 గురికి రూ 80 లక్షలు, మైనారిటీలకు చెందిన 20 మందికి రూ. 2లక్షల , 20వేలు విభిన్న ప్రతిభావంతులకు చెందిన 5 గురికి రూ. 75 వేలు ఆర్థిక సహాయం అందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా ద్వారా నిరుపేదలైన ఆడపిల్లల వివాహానికి వారి తల్లిదండ్రులకు అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నూతన వధూవరులు వారి జీవితాల్లో పరస్పరం మంచి భావాలతో సమాజంలో పేరుతెచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అందించే దిశగా ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, దివ్యాంగులు భవననిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా ముస్లిం మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్ఆర్ తోఫా ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద తల్లిదండ్రులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చైర్ పర్సన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ డిసెంబర్ 2023 త్రైమాసికం లో వివాహం చేసుకున్న 10,132 జంటలకు రూ.78.53 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మౌలిక సదుపాయాలు కల్పించి మెరుగైన విద్యా ప్రమాణాలను అందిస్తున్నదని తెలిపారు. నవరత్నాల పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సదుపాయాలను కల్పించడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో ఘంటా ప్రసాద్,పలువురు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల కు జేసీ సందర్శన





**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** జీలుగుమిల్లి ఆశ్రమ పాఠశాల వసతి గృహం విద్యార్థుల అస్వస్థతపై విచారణ చేసి నివేదిక అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అధికారులను ఆదేశించారు. జీలుగుమిల్లి ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో సోమవారం అస్వస్థతకు గురై జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జాయింట్ కలెక్టర్ మంగళవారం అధికారులతో కలిసి పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులను ఆదేశించారు. విద్యార్థుల అస్వస్థతపై వెంటనే విచారణ చేసి నివేదిక అందించాలని జేసీ అధికారులను ఆదేశించారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో 8 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నామని, వీరిలో ఇద్దరు విద్యార్థులకు గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారన్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు సంబంధిత వ్యాధుల స్పెషలిస్ట్ లు కలిగిన ఆసుపత్రికి తరలించాలని వైద్యాధికారులను జేసీ ఆదేశించలామని, మిగిలిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. జేసీ వెంట పాల్గొన్న వారు గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ నాయుడు, .ఇన్చార్జి తహాశీల్దార్ కే.వరలక్ష్మి, ఆసుపత్రి సూరింటెండెంట్ బేబీ కమల, DT రమేష్,VRO సురేష్,ఆసుపత్రి HDS సభ్యుడు ఆర్. భావనా ఋషి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత....









**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** మోటారు సైకిల్ పై మితిమీరిన వేగంతో నడుపుతూ విన్యాసాలు చేస్తూ అటువంటి వీడియోలను వైరల్ చేసే ఆకతాయిలపై సుమోటాగా కేసు నమోదు చేయాలని ఎస్పీ కి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచించారు. 32వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా రవాణశాఖ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడిపే యువకులను గుర్తించి వారిపై సుమోటోగా కేసులు నమోదు చేయాలన్నారు. ఇటీవల కాలంలో విద్యార్ధులు రహదారులపై ఎదుటవారిని భయబ్రాంతులకు గురిచేస్తూ టూ వీలర్లపై మితిమీరిని వేగంతో ప్రయాణించి ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. సమావేశంలో పాల్గొన్న ఆటోడ్రైవర్లను ఉద్దేశిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ భగవద్గీతలో ఒక విషయంవుంటుందని మీరు అర్జునినికి కృష్ణుడు ఒక రధసారధిగా ఉన్నారని మీరుకూడా ప్రతివక్తి ఒకచోటునుంచి మరోక చోటుకు వెళ్లేటప్పుడు మీరే మాఅందరికి రధసారధులన్నారు. సమాజంలో ఆటో డ్రైవర్లు, ప్రయాణికుల ప్రాణాలు కాపాడే రధసారధులని పేర్కోన్నారు. ఈ రదసారధులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడిపే సమయంలో మద్యం సేవించకుండా ఆటోలు నడిపి ప్రజలను సురక్షిత గమ్యాలకు చేర్చాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. అతివేగంగా వెళ్లడం వలన మీప్రాణాలకే కాకుండా ఎదుటవారి ప్రాణాలు పోయే అవకాశం ఉందని అందువల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్న వాస్తవాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచంలో ప్రతి నిమిషానికి 2 మరణాలు సంభవిస్తున్నాయని రోడ్డు భద్రతా గణాంకాలు పరిశీలిస్తే రోజుకు 3,200 మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అందులో 11 శాతం భారతదేశంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇటీవల కాలంలో మంచి నాణ్యతతో జాతీయ రహదారులు ఏర్పాడటంతో ఆ మార్గంలో మితిమీరిన వేగంతో వాహనాలను నడిపేవారి సంఖ్యకూడా పెరిగిందని దానిమూలంగా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దూర ప్రయాణాలు డ్రైవ్ చేస్తూ విశ్రాంతి లేకుండా అలసటకు గురై రెప్పపాటు ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారన్నారు. జాతీయ రహదారులకు ప్రక్కనవున్న గ్రామాలనుండి ప్రజలు రోడ్డు దాటివెళ్లవలసిన సమయంలోను, అపసవ్యదశలో వాహనాలు నడిపే సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇటుంటి సంఘటనలు దృష్టిలో ఉంచుకొని గుండుగొలనువద్ద ఫుట్ పాత్ మంజూరు చేయడం జరిగిందన్నారు. వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ లు, సీట్ బెల్టులు ధరించాలన్నారు. ఈ విషయంలో ముఖ్యంగా జాతీయ రహదారి వెంబడి గ్రామస్థులకు అవగాహన పెంచాలన్నారు. మన నిర్లక్ష్యంవల్ల ఇతర ప్రాణాలకు ముప్పురాకూడదన్నారు. ఏలూరు నగరంలో రూ. 2 కోట్ల తో రహదారి గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఆర్ అండ్ బి రహదారులు మెయింట్ నెన్స్ కు గ్రాంటు వచ్చిందన్నారు. రెండు వాహనాల మద్య కనీసదూరం పాటించాలని సూచించారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే వెంటనే స్పందించాలని ప్రమాదానికి గురైన వారిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించాలన్నారు. ఈ సమయంలో ప్రమాదానికి గురైన వారినిఆసుపత్రుల్లో చేర్చే వారిని ఎటువంటి ఇబ్బంది పెట్టటం జరగదని ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు కూడా వెలువడ్డాయన్నారు. జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లా ఎస్ పి మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు .లారీ డ్రైవర్ లు.ట్రక్ డ్రైవర్ లు మద్యం సేవించి మితిమీరిన వేగం తో వాహనాలు నడిపి వారి ప్రాణాలతో బాటు ఎదుటివారి ప్రాణాలుకూడా తీస్తున్నారని అన్నారు.మద్యపానం.మితిమీరిన వేగం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని చెప్పారు.కొంతమంది ట్రక్ డ్రైవర్ లు అతి వేగంగా వెళ్లి ఆగివున్న వాహనాలను డీ కొట్టి వారి ప్రాణాలతో పాటు ఆగి ఉన్న వాహనం లో ఉన్న వారి ప్రాణాలు కూడా తీస్తున్నారన్నారు.ఉప రవాణా కమీషనరు ఎస్ శాంతకుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా బై పాస్ లలో ను.జాతీయ రహదారుల్లోనూ జరుగుతున్నాయన్నారు. గ్రామీణ రహదారుల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి డ్రైవ్ చేస్తూ ఎదురెదురుగా డీ కొట్టి ప్రమాదాల బారిన పడి ఒక్కో సారి కాళ్ళు చేతులు.లేదా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారులు సూచనలు పాటించి వాహనాలు నడిపి తే మీ ప్రాణాలతో బాటు ఎదుటి వారి ప్రాణాలు కూడా కాపాదిన వారౌతారని భద్రతా వారోత్స వాల ముగింపు సందర్భంగా ఆటో డ్రైవర్ లకు లారీ డ్రైవర్ లకు జిల్లా అధికారులు పిలిపించి వారికి ట్రాఫిక్ నియమ నిబంధనలు వివరించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా 2022వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు మూలంగా లక్షా 68 వేల మంది ప్రాణాలు కోల్పోగా, 3.80 లక్షల మంది గాయాల బారిన పడ్డారన్నారు. దీనిని దృష్టిలో వుంచుకొని 2030 నాటికి కనీసం సగం రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే లక్ష్యంగా ప్రతిజ్ఞ చేయాలన్నారు. కార్య క్రమం లో ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, డిఎస్పీ ప్రభాకర్, జిల్లా ప్రజారవాణాశాఖ అధికారి వరప్రసాద్, ఆర్టిఓ కె. శ్రీహరి, మోటారు వెహికల ఇన్ స్పెక్టర్లు కెవిఎస్ ప్రసాద్, జి. ప్రసాదరావు, జి. నాగమురళి, రహదారి భద్రత వైద్యురాజి. మౌనిక, పంచాయితీరాజ్ ఎస్ఇ, జిల్లా స్థాయి ఆర్ టి ఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు సేఫ్టీ కో ఆర్డినెటర్లు గా శిక్షణ పొందిన వారికి ఆర్ టి ఓ అధికారులు కలెక్టర్ .ఎస్ పి చేతుల మీదగా సర్టిఫికెట్స్ అందజేశారు

# విద్యుత్ వినియోగదారుల వేదిక

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో:** విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఈ నెల 23వ తేదిన ఉదయం 10:30ని నుండి 01:00 వరకు భీమడోలు మండలం భీమడోలు గ్రామములో వి సి కన్వెన్షన్ హాల్ వద్ద నిర్వహించనున్నామని ఏపీఈపీడీసీఎల్ ఏలూరు ఈఈ జెపిబి నటరాజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరం చైర్ పర్సన్, కన్స్యూమర్ గ్రీవెన్సెస్ ఫోరమ్. విశ్రాంత న్యాయమూర్తి . డా బి .సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశంలో భీమడోలు సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ తమ సమస్యలతోపాటు నిర్వహణపై తగు సూచనలు అందించాలని ఈఈ నటరాజన్ కోరారు.

# కన్నెపల్లి నుండి మేడారానికి సమ్మక్క, సారలమ్మ ఆగమనం...అద్వితీయం!

తెలంగాణవీణ, మేడారం : మేడారం జాతరలో ప్రధాన ఘట్టం సమ్మక్క, సారలమ్మ దేవతలను గద్దెపైకి తీసుకురావడం. అమ్మల రాక ఘట్టం తో... భక్తులకు కలిగే అద్భుత అనుభూతి అనిర్వచనీయం. లక్షలాది మంది భక్తులు తమ హృదయంలో సమ్మక్క-సారలమ్మను నింపుకొని మొక్కులు చెల్లించే దృశ్యాన్ని కళ్లారా చూడాలి తప్ప వర్ణించలేం. సమ్మక్క, సారలమ్మ పూజారులను ఒప్పించి అమ్మవార్లను గద్దెకు తీసుకురావడం అధికార యంత్రాంగానికి విధిగా అనాదిగా వస్తున్న ఆచారం. ఆ సమయంలో దేవతల ఆగమనం కోసం పడిగాపులు కాసే లక్షలాది మంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించేందుకు అధికారులు పూజారులను బతిమాలి ఒప్పించి తీసుకొస్తారు. గిరిజన సంప్రదాయక వాయిద్యాలతో సమ్మక్క, సారక్కలను తీసుకొచ్చే ఆ ఘట్టం మహోద్విగ్నంగా ఉంటుంది.

మేడారం జాతరలో ప్రతీ ఒక్క సన్నివేశం ఆదివాసీ ప్రత్యేక సంస్కృతీ, సాంప్రదాయాలకు నిలువుటద్దంగా ఉంటుంది. మంత్రాలు, హంగులు, ఆర్భాటాలు ఉండక తమదైన విశిష్ట ఆరాధ్య విధానాలతో జాతరలోని ప్రతీ ఘట్టం ఉంటుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో అత్యంత ప్రధాన ఘట్టం చిలకల గుట్ట నుండి సమ్మక్క ఆగమన దృశ్యం అధికారుల ఆహ్వానంతో మేడారానికి కదిలే సారలమ్మ మేడారంలో తొలి మరో ఘట్టం కన్నెపల్లి నుండి సారలమ్మ రావడం. మేడారానికి ఏడెనిమి కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నెపల్లి గ్రామం నుండి సారలమ్మ మేడారం గద్దెలవద్దకు రావడం, ప్రధానంగా కన్నెపల్లి గుడి నుండి కోయ పూజారులు సారలమ్మను బయటికి తెచ్చే విధానం అత్యంత ఆసక్తికరంగా ఉంటుంది. లక్షలాది భక్తుల తన్మయత్వం నడుమ, ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ నుండి వచ్చే ఆదివాసీలు, గుత్తి కోయల నృత్యాల మధ్య సారలమ్మ రావడం ఒక అద్భుత దృశ్యం. జిల్లా జాయింట్ కలెక్టర్ సారలమ్మ అమ్మవారికి స్వయంగా స్వాగతం పలుకుతారు. పోలీసు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మేడారం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఈ సందర్భంగా హాజరవుతారు.

కన్నెపల్లి లో సారలమ్మ వెళ్లే మార్గంలో వందలాది మంది మార్గ పొడుగునా పడుకొని ఉండడం , తమపై నుండి సారలమ్మ వెళితే తమ కష్టాలు, అనారోగ్య సమస్యలు తీరుతాయని నమ్మకం. ఇక్కడ కోయలు వాయించే డోళ్ళ సప్పుడు ప్రత్యేకత గా చెప్పవచ్చు. సారలమ్మ రాక కు ఒక గంట ముందు నుండే వాయించే డోలు వాయిద్యాలు హోరు, అక్కడి వాతావరణాన్ని ఒక తన్మయంలోకి తీసుకెళ్లేవిధంగా ఉంటుంది. శిగమూగుతూ అమ్మవారిని ఆహ్వానిస్తూ ఉండే ఆ మహిళలు, వారిని పట్టుకోలేక



ఆశక్తులవుతూండే పురుషులు, ఇక, గుడి వెలుపల ఛత్తీస్ గఢ్ గుత్తి కోయలు తమదైన ప్రత్యేకమైన అలంకారాలు, వేష దారణలతో చేసే నృత్యాలు, చూస్తేనే కానీ వాటిని వివరించలేం. ఇక, కన్నెపల్లి కి చెందిన ఆదివాసీ యువతులు ముందుగా ఈ సారలమ్మ గుడికి అలుకుడు పెట్టి ముగ్గులు వేయడంతో ప్రారంభమయ్యే సారలమ్మ రాక, ఇక్కడే ఏర్పాటు చేసిన మేక పోతు జడితి ఇవ్వడంతో మొదలవుతుంది. ముందుగా .... వంశానికి చెందిన వడ్డెలుసారలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేస్తారు. ఇది దాదాపు ఒక గంట పాటు ఉంటుంది. అనంతరం, జాయింట్ కలెక్టర్ , ఇతర అధికారులు, మేడారం ట్రస్ట్ బోర్డు సభ్యులు పూజలు నిర్వహిస్తారు. ఈ సమయంలో సారలమ్మ ఆలయ ఆవరణలో ఒక మేకపోతు జేడ్తి ఇచ్చిన అనంతరం, గుడిలోనుండి తెల్లని వస్త్రంతో తయారు చేసిన హనుమంతుడి బొమ్మతో ఉన్న పతాకంతో వడ్డెలు ఒక్కసారిగా గుడి నుండి బయటకు రావడం సారలమ్మ రాకకు చిహ్నంగా ఉంటుంది. సారలమ్మ తో గుడి చుట్టూ ప్రదక్షణం చేసిన అనంతరం దారిపై పడుకొని ఉన్న వందలాది భక్తులపై నుండి సారలమ్మ ను తీసుకెళ్లే వడ్డెలు నడుచుకుంటూ కన్నెపల్లి గ్రామంలో పర్యటిస్తారు. గ్రామస్తులు తమ ఇంటి ముందు సారలమ్మకు నీటిని ఆరపోసి, కొబ్బరికాయలు సమర్పిస్తారు.

పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయంతో నే జరిగే ఈ సారలమ్మ ఆగమనం సందర్భంగా కన్నెపల్లి ఆలయంతోపాటు చుట్టూ కనీసం ఒక అర కిలోమీటర్ పొడుగునా భక్తులతో పూర్తిగా నిండి పోతుంది. ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ కు చెందిన ఆదివాసీలు తన్మయత్వంతో చేసే శిగాలు గిరిజన సంస్కృతిని ని ప్రతిబింబిస్తాయి.

ఈ సారలమ్మ ఆగమన అద్భుత ఘట్టాన్ని ఆవిష్కరించేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో జర్నలిస్టులు పడే ఇబ్బందులు, బాధలు ఇన్ని అన్నీ కావు. ప్రతి అంశాన్ని తమ వీడియో, ఫోటో కెమెరాలో బంది చేసేందుకు అక్కడి గోడలపైకి కొందరు, చెట్లపైకి కొందరు... ఇలా సరైన పొజిషన్ చూసుకొంటారు. ఈ క్రమంలో, వీరిని పోలీసులు అడ్డుకోవడం వారితో జర్నలిస్టులు వాగ్వివాదం చేయడం ప్రతీ జాతరలో ఉంటూనే ఉంది.

కన్నెపల్లి నుండి బయలు దేరిన సారలమ్మ మధ్యలో ఉన్న జంపన్న వాగులో పారే నీళ్ళనుండి మేడారం గద్దెలకు చేరుకోవడానికి దాదాపు రెండున్నర గంటలకు పైగానే పడుతుంది. ఇదే సమయానికి గోవింద రాజులు, పడిగెడ్డ రాజులు కూడా మేడారం లోని వారి వారి గద్దెలపైకి చేరుకుంటారు. ఇలా, మేడారం జాతర లోని తొలిరోజు కార్యక్రమం అత్యంత వైభవంగా, పూర్తిగా కోయ గిరిజన సాంప్రదాయంతోనే జరుగుతుంది.

గట్టమ్మను దర్శించుకున్నాకే ...

మేడారం జాతరకు వెళ్లే భక్తులు, మొదట గట్టమ్మ తల్లిని దర్శించుకోవాల్సిందే. లేకపోతే తిప్పలు తప్పవని భక్తుల నమ్మకం. వరంగల్ నుంచి మేడారం వెళ్లే దారిలో ములుగు పట్టణానికి వెళ్లడానికి ముందు రోడ్ పక్కనే గట్టమ్మగుడి ఉంటుంది. గట్టమ్మకు ముందుగా మొక్కులు చెల్లించకుండా వెళ్తే గట్టమ్మ ఆగ్రహానికి గురికాకతప్పదని భక్తుల నమ్మకం. మేడారం జాతర పనులు ప్రారంభించడానికి ముందు వరంగల్ జిల్లా అధికారులు కూడా ముందుగా గట్టమ్మకు పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది.

# రాజ్య సభ సభ్యులుగా ముగ్గురు ఏకగ్రీవ ఎన్నిక

**తెలంగాణవీణ, పాలిటిక్స్ :** రాష్ట్రంలో రాజ్యసభ ఎన్నికల పర్వం ముగిసింది. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, యువజన సంఘం నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ రాష్ట్రం తరపున పెద్దల సభకు ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర కు వరుసగా రెండో సారి రాజ్యసభ ఎంపీగా అవకాశం వరించింది. రాష్ట్రంలో ఉన్న మూడు స్థానాలకు ముగ్గురు మాత్రమే బరిలో ఉండడం.. నామినేషన్ల గడువు ముగియడంతో పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు ఎంపీలుగా ఎన్నికయినట్లు ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు లింగయ్య యాదవ్, సంతోష్ కుమార్, వద్దిరాజు రవిచంద్రల పదవీకాలం ఏప్రిల్ తో ముగియనున్న నేపథ్యంలో ఆస్థానాలను భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం ఈ నెల 8న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ నెల 15వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం రేణుకా చౌదరి, అనిల్ కుమార్ లను తమ అభ్యర్థులుగా ప్రకటించగా.. రాజ్యసభ ఎంపీగా కేవలం రెండేళ్లు మాత్రమే అవకాశం దక్కిన బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కేసీఆర్ మరోసారి అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.. శ్రమజీవి పార్టీ నుంచి జాజుల భాస్కర్, భోజరాజు కోయాల్కర్,స్వతంత్ర అభ్యర్థిగా కిరణ్ రాథోడ్ నామినేషన్ వేశారు. కాగా వారి నామినేషన్లను తిరస్కరించిన ఎన్నికల సంఘం బరిలో మిగిలిన ముగ్గురిని రాజ్యసభ ఎంపీలుగా ప్రకటించింది. ఈ సందర్భంగా తమకు ఎంపీలుగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డికు రేణుకా, అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలపగా.. తనకు వరుసగా రెండో సారి అవకాశం ఇచ్చిన కేసీఆర్ కు బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ వేదికగా రాష్ట్ర సమస్యలు ప్రస్తావించడం ద్వారా పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన ఎంపీలు తెలిపారు.

# ప్రతి విషయములో రైతులకు రాష్ట్ర ప్రభుత్వము అండగా ఉంటుంది - తుమ్మల నాగేశ్వర రావు

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** రైతులు పంట వేసిన రోజు నుండి ఆ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకొనేంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి విషయములో రైతులకు అండగా ఉంటుందని గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీయుత తుమ్మల నాగేశ్వర రావు గారు తెలియజేసారు.కేవలం ఒకటి లేదా రెండు పంటల కొనుగోళ్లు చేసి మిగతా పంటలకు గిట్టు బాటు ధర అందించే విషయములో గత ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి కారణంగా రాష్ట్రములో 75% సాగు విస్తీర్ణము రెండు /మూడు పంటల క్రిందకు వచ్చింది. ఈ పరిస్థితిని నివారించి అన్నీ పంటలకు గిట్టు బాటు ధర వచ్చే విధంగా అవసరమగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ క్రమంలో పసుపు బోర్డు ఏర్పాటు, CII సెంటర్ల కొనసాగింపుకు విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. ఇప్పుడు మార్కెట్లకు పోటెత్తుతున్న మిర్చి పంట అమ్మకాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కానీ, ధర విషయంలో తేడా కానీ రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడమైనది. రాష్ట్ర స్థాయిలో మరియు జోనల్ స్థాయిలో పనిచేసే సంబంధిత అధికారులను అమ్మకాలు ఎక్కువగా జరిగే మార్కెట్లకు పర్యవేక్షకులుగా నియమించి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొనే ఏర్పాట్లు చేయడం జరిగినది. ఈ సీజన్ లో రాష్ట్రములో 3 లక్షల 91 వేల ఎకరాలలో మిర్చి సాగుచేయగా ఇప్పటికే 94395.08 మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్ కు రావడం జరిగిందని రానున్న రోజుల్లో 337014 మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉన్నదని కావున మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారులు / మార్కెట్ కమిటీ కార్యదర్శులు ఎటువంటి నిర్లక్ష్యమునకు తావివ్వకుండా, అమ్మకాలు సజావుగా సాగేంధుకు అన్నీ చర్యలు చేపట్టాలని లేనిచో కఠినచర్యలు తీసుకొంటామని మంత్రి గారు హెచ్చరించడమైనది. అధే విధంగా వేరుశనగ అమ్మకాల్లో రైతులకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే సత్వరము పరిష్కరించి అమ్మకాలు సజావుగా సాగేటటట్లు చూడాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఈ యాసంగి లో దాదాపు 2 లక్షల ఎకరాలలో వేరుశనగ సాగుకాగా 1.92 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి రాగలదని అంచనా వేయడం జరిగింది. ఇప్పటికే 93 వేల మెట్రిక్ టన్నులు అమ్మకానికి రాగా , స్వంత అవసరాలకు పోను ఇంకా మార్కెట్లకు 46 వేల టన్నుల వేరుశనగ వచ్చే అవకాశం ఉందని తెలియజేసారు. వ్యవసాయ మరియు ఉద్యానశాఖల నుంచి కూడా అధికారులను సంబంధిత జిల్లా అధికారులు తో మిర్చి మరియు వేరుశనగ అధికముగా పండించే జిల్లాలను సందర్శించి, రైతులందరికీ మార్కెట్లకు ఉత్పత్తులను తీసుకొచ్చే విషయములో అవగాహన కల్పించగలరని ఆదేశించడమైనది.

# ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్యని పరామర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే హరీష్ రావు

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్యని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు. మూడు రోజుల క్రితం తన భర్త రామకృష్ణా రెడ్డి గారు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు హిమాయత్ నగర్ లోని నివాసానికి వెళ్లి పరామర్శించారు. రామకృష్ణారెడ్డికి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. హరీశ్ రావు వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల్ల వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.

## "పెంకుటిల్లు" పుస్తకావిష్కరణ చేసిన ఎమ్మెల్సీ కవిత



**తెలంగాణవీణ, హైదరాబాద్:**

సహజత్వానికి అద్దంపట్టే కవిత్వం

అజరామరంగా నిలుస్తుందని డాక్టర్ కాంచనపల్లి కవిత్వం సహజ సుందరంగా, చైతన్యవంతంగా సాగుతుందని శాసనమండలి సభ్యులు, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తన నివాసంలో డాక్టర్ కాంచనపల్లి రచించిన పెంకుటిల్లు కవితా సంపుటిని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాహిత్య నేపథ్యం కలిగిన కుటుంబంలో జన్మించిన కాంచనపల్లి ఆ వారసత్వాన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నాడని విభిన్న ప్రక్రియల్లో ప్రతిభావంతంగా ప్రయోజనాత్మకంగా రాణిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన నేపథ్యంలో సాహిత్యంలోనూ తెలంగాణ ముద్ర బలంగా వేసిన కవి డాక్టర్ కాంచనపల్లి అని, అటువంటి చక్కని కవిత్వానికి "పెంకుటిల్లు" నిదర్శనమని అభినందించారు. పెంకుటిల్లు కవితా సంపుటిని తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వాధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్ కు అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రంథాన్ని అంకితం తీసుకోవడం గర్వకారణంగా భావిస్తున్నానని డాక్టర్ కాంచనపల్లి తెలంగాణ స్పృహ అందరికీ ఆదర్శమని అన్నారు. రచయిత కాంచనపల్లి మాట్లాడుతూ పుస్తకాలలో జీవించే పరిణితి కవులకు రావాలని, పాఠకులను తమ కవిత్వంతో తీసుకెళ్లాలని అప్పుడే తమ తాత్విక దృక్పథం ఆవిష్కృతం అవుతుందని అన్నారు. తన "పెంకుటిల్లు" లో ఆ ప్రయత్నం చేసినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీనాచారి, ప్రముఖ కవులు డాక్టర్ చెమన్, ఘనపురం దేవేందర్, కల్లెం నవీన్ రెడ్డి, కురుమయ్య, రాజీవ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల పనితీరుపై సమీక్షించి విద్యార్థుల ప్రాణాలను కాపాడండి - ఎమ్మెల్సీ కవిత



- * **విద్యార్థినుల వరుస ఆత్మహత్యలు తీవ్రంగా కలచివేస్తున్నాయి**
- * **విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించడానికి కౌన్సిలర్ల సంఖ్యను పెంచండి**
- * **ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత వైఖరిని వీడాలి**
- * **ఆత్మహత్య చేసుకున్న ఇమాంపేట ఎస్సీ హాస్టల్ విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత**

**తెలంగాణవీణ,సూర్యపేట :** గురుకుల పాఠశాలల్లో విద్యార్థినుల వరుస ఆత్మహత్యలు కలచివేస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దీనిపై దృష్టి సారించి గురుకుల పాఠశాలల పనితీరుపై సమీక్షించి ఆడబిడ్డల ప్రాణాలను కాపాడాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు కౌన్సిలర్ల సంఖ్యను పెంచాలని సూచన చేశారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అస్మిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. మంగళవారం నాడు సూర్యపేట జిల్లా మోతె మండలంలోని బుర్కచెర్ల గ్రామంలో అస్మిత తల్లిని, కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.... ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అస్మిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. అదే పాఠశాలలో కొద్దికాలం క్రితం మరొక విద్యార్థిని కూడా ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. రెండు వారాల క్రితం భువనగిరి గురుకుల పాఠశాలలోనూ ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ఇలా ఆడపిల్లల వరుస ఆత్మహత్యలు తనను కలచివేశాయని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో ఏం జరుగుతోందో అన్నదానిపై సమీక్ష చేయాలని చేతులు జోడించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరీ ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల ఒత్తిడితో ఉన్నారా అన్నది కూడా ప్రభుత్వం ఆలోచించన చేయాలని సూచించారు. గురుకులాలను ఏర్పాటు చేసి లక్షలాది మంది పిల్లలను చదివిపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వరుస సంఘటనల జరుగుతుంటే ఆందోళన కలిగిస్తుందని స్పష్టం చేశారు. ఆడపిల్లలు సున్నితంగా ఉంటారు కాబట్టి ఆత్మహత్య చేసుకునేంత స్థాయికి ఎందుకు ఒత్తిడి చేస్తున్నారు ? సిలబస్ బాగలేదా ? కౌన్సిలర్ల సంఖ్య తక్కువగా ఉందా ? మరే సౌకర్యాల కొరత ఉందా ? సమయానికి నాణ్యమైన ఆహారం అందుతుందా ? వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యా శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరు కాబట్టి సమీక్ష చేయడానికి స్వయంగా ముఖ్యమంత్రియే చొరవ తీసుకోవాలని సూచించారు. పరీక్షల సమయం విద్యార్థుల మానసిక ఒత్తిడిని తొలగించే విధంగా కౌన్సిలర్ల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మార్కులు, ర్యాంకులు అంటూ ఒత్తిడి చేయవద్దని కోరారు. అయితే, విద్యార్థినుల ఆత్మహత్యల సంఘటనల్లో దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆక్షేపించారు. భువనగిరి సంఘటనతో పాటు ఇమాంపేట హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర దర్యాప్తు జరిపించడానికి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్షపూరిత వైఖరిని వీడాలని స్పష్టం చేశారు. పరీక్షలు దగ్గరకు వస్తున్న ఇలాంటి సమయంలో విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడం శోచనీయమని విమర్శించారు. తక్షణమే విద్యాశాఖకు మంత్రిని నియమించే దిశగా ముఖ్యమంత్రి చొరవ చూపాలని సూచించారు.

# పోసాని కృష్ణమురళి సంచలన వ్యాఖ్యలు



**తెలంగాణ వీణ , జనరల్ :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ మీద ఏపీ చలనచిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఛైర్మన్, సినీ నటుడు పోసాని కృష్ణమురళి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాపు సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు తమ ఓట్లను టీడీపీకి వేయమని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అలా అనడం వ్యభిచారంతో సమానమంటూ పోసాని కృష్ణమురళి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ చేసిన పని కాపులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఇక ఏపీలో మహిళ అక్రమ రవాణా జరుగుతోందంటూ పవన్ కళ్యాణ్ గతంలో చేసిన వ్యాఖ్యలపైనా పోసాని కృష్ణ మురళి విరుచుకుపడ్డారు. మహిళల అక్రమ రవాణా గురించి పవన్ కళ్యాణ్ నిరాధార ఆరోపణలు చేశారనీ.. అసలు ఆ ఆరోపణల్లో న్యాయం ఉందా అంటూ పోసాని ప్రశ్నించారు. ఏపీలోని మహిళలు ఎవరి ఊర్లల్లో వాళ్లు సంతోషంగా పనిచేసుకుంటూ ఉంటే ఉమెన్ ట్రాఫికింగ్ జరుగుతోందని ఆరోపిస్తూ పవన్ కళ్యాణ్ జీవితంలోనే అతిపెద్ద తప్పు చేశారని పోసాని మండిపడ్డారు. తన వ్యాఖ్యలపై పవన్ కళ్యాణ్ సిగ్గుపడాలని.. ఏపీలోని ఆడబిడ్డలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం కాపు మహిళల కాళ్లు పట్టుకుని క్షమాపణలు అడగాలని పోసాని డిమాండ్ చేశారు.ఇదే క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపైనా పోసాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.హెరిటేజ్ సంస్థ మోహన్ బాబుదన్న పోసాని కృష్ణమురళి.. ఈ విషయం తనకు తప్ప మిగతావాళ్లకు పెద్దగా తెలియదన్నారు. మోహన్ బాబును మోసం చేసి హెరిటేజ్ సంస్థను తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయం అబద్ధమని అనుకుంటే తనకు నార్కోటెస్ట్ చేయించాలన్న పోసాని కృష్ణమురళి.. అబద్ధమని తేలితే తనను లైవ్‌లోనే చెప్పుతో కొట్టండి అంటూ సవాల్ చేశారు.జయప్రదను ఎలా అవమానించారో అందరికీ తెలుసన్న పోసాని.. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన మంచి పథకాలను చంద్రబాబు అధికారంలోకి రాగానే నాశనం చేశాడని విమర్శించారు. ఇప్పుడేమో సీఎం అవ్వడానికి ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలన్నీ తెస్తామని అబద్ధపు హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు.ఇక కమ్మ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిగా చంద్రబాబు కోసం పాదయాత్ర చేస్తానన్న పోసాని కృష్ణమురళి.. గెలిచి సీఎం అయిన తర్వాత అయినా చంద్రబాబు నార్కో టెస్టుకు సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు.

# నల్గొండలో మెగా జాబ్‌మేళా..

**తెలంగాణ వీణ , జనరల్ :** నిరుద్యోగులకు నల్గొండ జిల్లా కలెక్టర్ హరిచందన గుడ్‌న్యూస్ చెప్పారు. నల్గొండ జిల్లాలో ఫిబ్రవరి 26వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన వెల్లడించారు. 100కి పైగా కంపెనీల్లో 5000కు పైగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం 'X' (ట్విటర్) వేదికగా ప్రకటించింది. స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ జాబ్‌మేళా లక్ష్యమని స్పష్టం చేశారు.ఈనెల 26న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ మెగా జాబ్ మేళా జరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సెల్ (TFMC) సహకారంతో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ మేనేజ్‌మెంట్ (TASK) ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఎస్ఎస్‌సీ, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, పీజీ అర్హత కలిగిన అభ్యర్థులు తమ రెజ్యూమె, విద్యార్హత డాక్యుమెంట్‌లను వెంట తీసుకొని రావాలని సూచించారు. అలాగే.. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సైతం నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




**Genpact : జెన్‌ప్యాక్ట్ హైదరాబాద్‌లో కన్సల్టెంట్ పోస్టులు**

జెన్‌పాక్ట్ కంపెనీ కన్సల్టెంట్, మాన్యువల్ క్వాలిటీ టెస్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ లింక్ ద్వారా అప్లయ్ చేసుకోవచ్చు.

అర్హత: సంబంధిత టెక్నికల్ విభాగంలో బీటెక్ ఉత్తీర్ణత. ఎస్‌డీఎల్‌సీ రిలేషనల్ డేటాబేస్ (పోస్ట్‌గ్రెస్/ ఒరాకిల్) నైపుణ్యాలు. బ్యాంకింగ్/ ఫైనాన్స్ డొమైన్‌లో పని అనుభవం. కమ్యూనికేషన్ నైపుణ్యాలు తదితరాలు కలిగి ఉండాలి.

జాబ్ లొకేషన్: హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

# సోనీ లివ్ ఫ్లాట్ ఫామ్ పైకి 'మహారాణి' సీజన్ 3!




**తెలంగాణ వీణ , జనరల్ :** ఓటీటీ ఫ్లాట్ ఫామ్ ల పై ఇప్పుడు విపరీతమైన పోటీ కనిపిస్తోంది. జనం మెచ్చే కంటెంట్ ను అందించడం కోసం అవి అన్ని వైపులా పరుగులు పెడుతున్నాయి. అందుకోసం భారీ సిరీస్ లను బరిలోకి దించుతున్నాయి. అలా సోనీ లివ్ ఫ్లాట్ ఫామ్ పైకి వచ్చిన వెబ్ సిరీస్ గా 'మహారాణి' కనిపిస్తుంది. హుమా ఖురేషి ప్రధానమైన పాత్రగా ఈ సిరీస్ రూపొందింది. ఈ వెబ్ సిరీస్ పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో కొనసాగుతుంది. 1990లలో బీహార్ రాజకీయాల నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఇంతవరకూ వచ్చిన సీజన్ 1 .. సీజన్ 2కి అనూహ్యమైన రెస్పాన్స్ వచ్చింది. దాంతో ఇప్పుడు సీజన్ 3ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతున్నారు. మార్చి 7వ తేదీ నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సిరీస్ లో రాణి భారతిగా హుమా ఖురేషి కనిపించనుంది. సీజన్ 2లో ఆమె జైలుకు వెళుతుంది. జైలు నుంచి బయటికి వచ్చిన ఆమె ఏం చేస్తుంది? తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఎలాంటి పథకాలు వేస్తుంది? అనేది కథ. సౌరభ్ భావే దర్శకత్వం వహించిన ఈ సిరీస్, ఎలాంటి రిజల్టును రాబడుతుందనేది చూడాలి.

# డీప్ ఫేక్ కంటెంట్ ను నిర్ధారించేందుకు హెల్ప్ లైన్ తీసుకువస్తున్న వాట్సాప్

**తెలంగాణ వీణ , జనరల్ :** ఇటీవల కాలంలో డీప్ ఫేక్ వీడియోలు, ఫొటోలు, ఇతర డీప్ ఫేక్ డిజిటల్ కంటెంట్ ఓ బెడదలా పరిణమించాయి. వీటి బాధితుల్లో సెలబ్రిటీలే ఎక్కువ మంది ఉన్నారు. అయితే, ఇవి నకిలీ వీడియోలా, ఒరిజనల్ వీడియోలా అని గుర్తించేందుకు వాట్సాప్ కీలకమైన హెల్ప్ లైన్ ను తీసుకువస్తోంది. అందుకోసం వాట్సాప్ మాతృసంస్థ మెటా... మిస్ ఇన్ఫర్మేషన్ కంబాట్ అలయన్స్ (ఎంసీఏ)తో చేయికలిపింది. ప్రత్యేకించి ఫ్యాక్ట్ చెక్ కోసమే పనిచేసేలా ఈ హెల్ప్ లైన్ కు రూపకల్పన చేస్తున్నారు. ఓ వీడియో ఒరిజనలా, డీప్ ఫేక్ వీడియోనా అనేది ఈ హెల్ప్ లైన్ తో నిర్ధారణ చేసుకోవచ్చు. ఈ ఏడాది మార్చి నుంచి ఈ హెల్ప్ లైన్ వాట్సాప్ యూజర్లకు అందుబాటులోకి రానుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను దుర్వినియోగం చేస్తూ రూపొందించే డీప్ ఫేక్ వీడియోలకు అడ్డుకట్ట వేయడమే తమ ప్రధాన ఉద్దేశం అని మెటా ఓ ప్రకటనలో వెల్లడించింది.



## సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా.. ? ఇలా చేస్తే బయటపడతారు..



**తెలంగాణ వీణ , జనరల్ :** ఏదైనా టైమ్‌పాస్ కానప్పుడు సోషల్ మీడియాకి వెళ్తే అసలు టైమే తెలియదు. సోషల్ మీడియా ప్రజెంట్ అందరినీ అలా అట్రాక్ట్ చేస్తుంది. అయితే, ఎక్కువసేపు సోషల్ మీడియాలో ఉంటే చాలా సమస్యలు వస్తాయి. వీటి బారిన పడకుండా ఉండి ఆ అలవాటుని దూరం చేయాలంటే ఏం చేయాలో తెలుసుకోండి.

**నోటిఫికేషన్స్ ఆఫ్ చేయడం..**

సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.

**ప్రైవసీ సెట్టింగ్స్..**

రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం.

**ఎగ్జిట్ అవ్వడం..**

సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది.

**రోజుకి కొంత..**

ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది.

**లాగ్ ఔట్..**

అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.

## నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




**తెలంగాణ వీణ , జనరల్ :** మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఎలా పిలుస్తాడో.. మాతృభాష కూడా అంతే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అప్రయత్నంగా వస్తుంది. అమ్మ మాటే మాతృభాష. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదు. అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాలి. మాతృభాషను పరిరక్షించుకోవాలి. ఈ కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నారు.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన నిర్వహించాలని యునెస్కో 30వ సాధారణ మహాసభ (1999 నవంబరు 17న) ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా పరిరక్షణ కార్యక్రమాన్ని యునెస్కో డైరెక్టర్ జనరల్ ప్రకటిస్తూ వస్తున్నారు. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. బహుభాషల విధానాన్ని ప్రోత్సహించాలని, అది విశాల దృష్టిని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందని యునెస్కో ప్రకటించింది. అయితే మాతృభాషను కాపాడుకుంటూనే దాని ద్వారానే తక్కిన భాషల్ని నేర్చుకోవడం, అనంత విజ్ఞానాన్ని పొందడం సరైన మార్గం అని యునెస్కో వెల్లడించింది.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏటా ఒక థీమ్‌ను కూడా యునెస్కో ప్రకటిస్తోంది. 'అభివృద్ధి, శాంతిభద్రతలు, సయోధ్యకు దేశీయ భాషలు దోహదపడతాయి' అనేది ఈ ఏడాది థీమ్. పారిస్‌లో ఉన్న యునెస్కో కేంద్ర కార్యాలయంలో ఫిబ్రవరి 21న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఏడు సెమినార్లు, ఒక వర్క్‌షాప్ జరగనున్నాయి. భాషల లెక్కింపు పై ఒక డిబేట్ కూడా జరగనుంది. మొత్తంగా చూసుకుంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భాషలను సంరక్షించడం, ఇతర భాషలను నేర్చుకోవడానికి మాతృభాషనే ఉపయోగించుకోవడమే ప్రధాన అంశంగా యునెస్కో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.తెలుగు భాషను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని అన్నారు శ్రీకృష్ణదేవరాయులు. తెలుగు భాషలోని మాధుర్యం, గొప్పతనం ఇక ఏ భాషలోనూ లేదని చాలా మంది కవులు చెప్పారు. నేటి ప్రపంచంలో దేశాల మధ్య, దేశ ప్రజల మధ్య సంబంధాలు ఎంతగానో పెరిగాయి. అనేక రకాలైన పనుల కోసం ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్లడం సర్వ సాధారణమైపోయింది. అందు వల్ల ఇంగ్లిష్ అంతర్జాతీయ భాషగా ఆమోదం పొందింది. అయితే ఈ ఇంగ్లిష్ భాష నేర్వటం అన్నది అవశరమూ, విజ్ఞాన సముపార్జన ధ్యేయం కావాలే కానీ మోజు కాకూడదు. ఈ మోజులో పడి మన మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదు. ఎగతాళి చేయకూడదు. కాబట్టి సుసంపన్నమైన మన భాషా సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకోవడం, మన భాషను, సంస్కృతినీ కాపాడుకోవడం, భావి తరాలవారికి దీన్ని అందించడం ఆ భాషా సౌందర్యసంపదను కాపాడటం అందరి కర్తవ్యం.

## హీరోగా ఎంట్రీ ఇస్తున్న మరో కమెడియన్!

**తెలంగాణ వీణ , సినిమా :** వెండితెరపై కమెడియన్స్ గా పేరు తెచ్చుకున్న చాలామంది, ఆ తరువాత హీరోలుగా కూడా కొంతకాలం పాటు సందడి చేశారు. ఆ జాబితాలో బ్రహ్మానందం .. అలీ .. సునీల్ వంటివారు కనిపిస్తారు. ఆ తరువాత సప్తగిరి కూడా కొన్ని సినిమాల్లో హీరోగా మెప్పించాడు. అలా ఇప్పుడు సుహాస్ .. సత్య .. వైవా హర్ష వంటివారు కనిపిస్తున్నారు. తాజాగా ఆ జాబితాలోకి అభినవ్ గోమఠం చేరిపోయాడు. ఆయన ఇండస్ట్రీకి వచ్చి పదేళ్లకు పైనే అయింది. హీరోలకు స్నేహితుడిగా ఎక్కువ పాత్రలను చేసిన అభినవ్, కామెడీలో తనదైన స్టైల్ చూపిస్తూ వచ్చాడు. అలాంటి ఆయన ఇప్పుడు 'మస్తు షేడ్స్ ఉన్నయ్ రా!' సినిమాతో హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. తిరుపతిరావు నిర్మించిన ఈ సినిమా, ఈ నెల 23వ తేదీన థియేటర్లకు రానుంది. చాలా తక్కువ పాత్రలతో .. లవ్ డ్రామా ప్రధానమైన కథాంశంగా ఈ సినిమా రూపొందిందని అభినవ్ చెప్పాడు. హీరోగానే చేయలని తాను అనుకోవడం లేదనీ, నచ్చిన పాత్రలు చేస్తూ వెళతానని అన్నాడు. వైశాలి కథానాయికగా నటించిన ఈ సినిమాలో, తరుణ్ భాస్కర్ ఒక కీలకమైన పాత్రను పోషించాడు.



## ఇంగ్లండ్ 'బజ్‌బాల్'.. ఇండియాలో కొంపముంచిందా?

**తెలంగాణ వీణ , క్రీడలు :** 'బజ్ బాల్' వ్యూహంతో ఇండియాలో అడుగుపెట్టిన ఇంగ్లండ్ జట్టుకు టీమిండియా కాళరాత్రి మిగిల్చింది. వరుసగా రెండు టెస్టుల్లో గెలిచి ఇంగ్లిష్ జట్టు బజ్ బాల్ వ్యూహాన్ని తిప్పికొట్టింది. భారత గడ్డపై అలాంటి వ్యూహాలు ఎందుకూ కొరగాకుండా పోతాయని చెప్పకనే చెప్పింది. మూడో టెస్టులో పర్యాటక జట్టు 434 పరుగుల భారీ తేడాతో ఓడిన తర్వాత బజ్ బాల్ ఆటపై సమీక్షకు సిద్ధమవుతోంది.జూన్ 2022లో లార్డ్స్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ ఈ బజ్ బాల్‌ను తెరపైకి తెచ్చింది. కెప్టెన్ బెన్‌స్టోక్, కోచ్ బ్రెండన్ మెకల్లమ్ కలిసి ఈ వ్యూహాన్ని అమలు చేసి విజయం సాధించారు. కివీస్ నిర్దేశించిన 277 పరుగుల లక్ష్యాన్ని దూకుడుగా ఆడుతూ ఇంగ్లండ్ ఛేదించింది. ఇదే వ్యూహాన్ని భారత్‌పైనా ప్రయోగించాలని భావించిన ఇంగ్లండ్ బొక్కబోర్లా పడింది. రాజ్‌కోట్ మ్యాచ్‌ను తిలకించేందుకు వచ్చిన టీమిండియా మాజీ లెఫ్టార్మ్ సీమర్ కర్సన్ ఘవ్రీ మాట్లాడుతూ.. ఇంగ్లండ్ బజ్ బాల్ తన సొంతగడ్డపైన కానీ, లేదంటే ఆస్ట్రేలియా పైన కానీ పనికొస్తుందని, ఇండియా పిచ్‌లపై అది విషాదాన్నే మిగులుస్తుందని పేర్కొన్నాడు.ఫ్లాట్ వికెట్ పై మాత్రమే బజ్ బాల్ వ్యూహం పనికొస్తుందని చెప్పాడు. టర్నింగ్ ట్రాక్‌పై అది ఎంతమాత్రమూ సురక్షితం కాదన్నాడు. టెస్ట్ క్రికెట్ అనేది చాలా గొప్పదని, పరుగులు సాధించడంపైనే ఆటగాడి నైపుణ్యం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాడు. బజ్ బాల్ క్రికెట్ ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలోనే పనికొస్తుందని, ఇండియా లాంటి ఫ్లాట్ పిచ్‌లపై అది పనిచెయ్యదని వివరించాడు. హైదరాబాద్ టెస్టులో 28 పరుగుల విజయం బజ్ బాల్ ద్వారా సాధించినదేనని, ఇండియాలోనూ బజ్ బాల్ వ్యూహం పనిచేస్తుందని భావించిందని, కానీ అది పూర్తిగా తప్పని ఘవ్రీ అభిప్రాయపడ్డాడు.



## మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు



**తెలంగాణ వీణ , క్రీడలు :** రంజీ ట్రోఫీలో బెంగాల్‌తో బీహార్‌తో జరిగిన చివరి మ్యాచ్ తర్వాత క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన భారత మాజీ ఓపెనర్ మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 2011లో సెంచరీ చేసినప్పటికీ ఫైనల్ స్కోరింగ్‌లో ఎందుకు చేరలేకపోయారని మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీని తాను అడగాలనుకుంటున్నానని మనోజ్ తివారీ చెప్పాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి హీరోలుగా ఎదిగే సత్తా తనకు ఉందని, అయితే తాను చేయలేకపోయానని అన్నాడు. చేయి. ఈ రోజుల్లో చాలా మంది మాజీ క్రికెటర్లు టెలివిజన్‌లో కనిపించే అవకాశాలు పొందుతున్నారని మరియు దాని గురించి కలత చెందుతున్నారని అతను విచారం వ్యక్తం చేశాడు. బీహార్‌తో జరిగిన చివరి మ్యాచ్ తర్వాత, కోల్‌కతా స్పోర్ట్స్ జర్నలిస్ట్స్ క్లబ్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో మనోజ్ తివారీ ప్రసంగించారు. ఐపీఎల్‌లో కేంద్రం ఆటగాళ్ల నిర్ణయంపై మనోజ్ తివారీ ఆందోళన వ్యక్తం చేశారు. యువ క్రికెటర్లు ఐపీఎల్‌ను ప్రాధాన్యతగా చూస్తున్నారని తాను గమనించానని చెప్పాడు. ఐపీఎల్‌లో ఆడని వారు ఖాళీ సమయం దొరికినప్పుడు దుబాయ్ లేదా ఇతర ప్రాంతాలకు వెళతారని, అయితే ఈ ధోరణి ప్రతిష్టాత్మకమైన రంజీ ట్రోఫీ యొక్క ప్రాముఖ్యతను దూరం చేస్తోందని అతను పేర్కొన్నాడు. తన వ్యాఖ్యలు నిషేధానికి దారితీస్తాయని మనోజ్ తివారీ ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఒక సోషల్ మీడియా పోస్ట్ కోసం తన మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించినందుకు విచారం వ్యక్తం చేశాడు. రంజీ ట్రోఫీ టోర్నీని రద్దు చేయాలంటూ మనోజ్ తివారీ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అయితే, దీనికి కారణాలు వివరించబడలేదు. ఆ తర్వాత ఆట విలువలో 20 శాతం జరిమానా విధించారు.బీసీసీఐని ఇప్పుడు రాజకీయ నాయకులు నడుపుతున్నారని, క్రీడాకారులు కాదని మనోజ్ తివారీ అన్నారు. ఈ విషయంపై తాను ముందే మాట్లాడి ఉండవచ్చని, ఇకపై బీసీసీఐని ఆటగాళ్లు కాదని, రాజకీయ నాయకులు నడుపుతున్నారని అన్నారు. తనకు కూడా రాజకీయ పార్టీతో సంబంధం ఉందని, అయితే తాను క్రీడాకారుడినని అన్నారు. రంజీ ట్రోఫీకి క్రమక్రమంగా ప్రాధాన్యత తగ్గుతోందని, దానికి ప్రాధాన్యత ఇవ్వాలని మనోజ్ తివారీ ఆందోళన వ్యక్తం చేశాడు. మనోజ్ తివారీ బెంగాల్ తరఫున 19 ఏళ్ల పాటు క్రికెట్ ఆడాడు. బెంగాల్ జట్టుకు నాయకత్వం వహించాడు. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున అత్యధిక పరుగులు చేసిన వారిలో ఒకడు. టీమిండియా తరఫున 12 వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు ఆడాడు.

## ఎక్సలెంట్ విజువల్స్ , ఎమోషన్స్ తో "ఆపరేషన్ వాలెంటైన్" ట్రైలర్




**తెలంగాణ వీణ , సినిమా :** మెగా యంగ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఎప్పటికప్పుడు కూడా ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లని అందించడానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు అలా తాను చేసిన మరో సరికొత్త ప్రయత్నమే "ఆపరేషన్ వాలెంటైన్". దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ హద తెరకెక్కించిన ఈ చిత్రం మొదటి నుంచి కూడా మంచి అవుట్ పుట్ తో వస్తుంది అనే బజ్ లో ఉంది.మరి ఆ మధ్య వచ్చిన టీజర్ లో విజువల్స్ కూడా ఆశ్చర్యపరచగా ఇప్పుడు లేటెస్ట్ గా రిలీజ్ చేసిన ట్రైలర్ అంతకు మించి ఉందని చెప్పాలి. 2019 ఫిబ్రవరి 14 న భారత సైన్యంపై జరిగిన ఓ దారుణ ఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కినట్టుగా ఇది వరకే కన్ఫర్మ్ కాగా మరి ట్రైలర్ లో మాత్రం దీనితో కూడిన ఎమోషన్స్ మరియు మెయిన్ గా ఆ విజువల్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి.ఎక్కడా కూడా ఒక్క షాట్ ఇది గ్రాఫిక్స్ అన్నట్టుగా అనిపించడం లేదు. ఇక రుద్రా గా వరుణ్ తేజ్ తన రోల్ లో ఇంటెన్స్ గా మరియు డైనమిక్ గా కనిపిస్తున్నాడు. ఇంకా హీరోయిన్ మానుషి చిల్లర్ తెలుగు డైలాగ్స్ ని ఈజ్ గా చెప్పినట్టు కనిపిస్తుంది. అలాగే దర్శకుడు మన దేశపు ఎమోషన్ ని కూడా బాగా హ్యాండిల్ చేసినట్టుగా అనిపిస్తుంది.వీటితో పాటుగా మిక్కీ జే మేయర్ మ్యూజిక్, హరి కే వేదాంతం సినిమాటోగ్రఫీలు బ్యాక్ బోన్ గా నిలిచాయని చెప్పొచ్చు. మొత్తానికి అయితే మేకర్స్ మాత్రం ఈ మార్చ్ 1న మంచి ట్రీట్ ని అందించేలా ఉన్నారని చెప్పాలి. మెయిన్ గా ఆ విమాన విన్యాసాలు మాత్రం బిగ్ స్క్రీన్స్ పై మంచి ఫీస్ట్ ఇస్తాయనిపిస్తుంది.

## ఈ వారం థియేటర్లలో/ ఓటీటీలలో రిలీజ్ కానున్న సినిమాలు ఇవే..




**తెలంగాణ వీణ , సినిమా :** గతవారం సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఊరు పేరు భైరవకోన ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 16న విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ రివ్యూ అందుకుంది.ఇందులో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య థాపర్ కీలకపాత్రలు పోషించారు. ఇక ఇప్పుడు ఈ వారం కూడా మరింత కామెడీ ఎంటర్టైన్మెంట్ అందించేందుకు రెడీ అయ్యారు మేకర్స్. మరీ ఫిబ్రవరి మూడవ వారం థియేటర్లలో, ఓటీటీలలో సందడి చేసేందుకు ఏఏ సినిమా లు రెడీగా ఉన్నాయో తెలుసుకుందామా.

**సుందరం మాస్టర్..**
ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో హాస్య నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నాడు హర్ష చెముడు. ఇప్పుడు 'సుందరం మాస్టర్' తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేందుకు సిద్ధమయ్యాడు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో దివ్య శ్రీపాద కథానాయికగా నటించగా.. హీరో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు సంయుక్తంగా నిర్మించారు. ఈ ఫిబ్రవరి 23న రిలీజ్ కానుంది.

**మస్త్ షేడ్స్ ఉన్నాయ్ రా..**
అభినవ్ గోమఠం ప్రధాన పాత్రలో నటిస్తున్న మస్త్ షేడ్స్ ఉన్నయ్ రా.. తిరుపతి రావు ఇండ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో తరుణ్ భాస్కర్, అలీ రెజా, వైశాలి కీలకపాత్రలు పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 23న రిలీజ్ చేయనున్నారు.

**సిద్ధార్థ్ రాయ్..**
చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో ల్లో నటించి మెప్పించాడు దీపక్ సరోజ్. ఇప్పుడు ఆయన హీరోగా రాబోతున్న సిద్ధార్థ్ రాయ్. యశస్వి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో తన్వి నేగి కథానాయికగా నటిస్తుంది. కొత్తతరం ప్రేమకథతో రూపొందించిన ఈ ను ఫిబ్రవరి 23న ఆడియన్స్ ముందుకు తీసుకురానున్నారు.

**ముఖ్య గమనిక..**
వేణు మురళీ ధర్ తెరకెక్కించిన ముఖ్య గమనిక. ఇందులో విరాన్ ముత్తం శెట్టి హీరోగా నటిస్తున్నారు. ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా వస్తున్న ఈ ను ఫిబ్రవరి 23న రిలీజ్ చేయనున్నారు.

**సైరన్..**
జయం రవి, అనుపమ పరమేశ్వరన్, కీర్తి సురేష్ ప్రధాన పాత్రలలో రూపొందించిన సైరన్. ఆంటోని భాగ్యరాజ్ దర్శకత్వం వహించిన ఈ మూవీని ఫిబ్రవరి 23న రిలీజ్ చేయనున్నారు. అలాగే బాలీవుడ్ హీరోయిన్ యామీ గౌతమ్, ప్రియమణి ప్రధాన పాత్రలలో నటించిన ఆర్టికల్ 370. ఆదిత్య సుహాస్ తెరకెక్కించిన ఈ ను ఫిబ్రవరి 23న రిలీజ్ చేయనున్నారు.

**ఓటీటీలో రిలీజ్ అయ్యే సినిమాలు..**

**నెట్ ఫ్లిక్స్..**
అవతార్.. ది లాస్ట్ ఎయిర్ బెండర్.. హాలీవుడ్ .. ఫిబ్రవరి 22, బరీడ్ ట్రూత్.. హిందీ .. ఫిబ్రవరి 23

**అమెజాన్ ప్రైమ్ వీడియో..**
అపార్ట్మెంట్ 404.. కొరియన్ సిరీస్.. ఫిబ్రవరి 23, పోచర్.. తెలుగు డబ్బింగ్.. ఫిబ్రవరి 23

**డిస్నీ ప్లస్ హాట్ స్టార్..**
విల్ ట్రెంట్.. వెబ్ సిరీస్.. ఫిబ్రవరి 21, మలైకోట్టై వాలిబన్.. మలయాళం.. ఫిబ్రవరి 23